# మంత్రపుష్పం



: వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**


వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 98862 65225




Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716

Email : care@srichalapathirao.com

Visit www.srichalapathirao.com to listen Pravachanas

# గురుదేవుల పరిచయము

శ్రీ దేవిశెట్టి చలపతిరావుగారు 1946 సెప్టెంబర్ 12వ తేదీన గుంటూరు జిల్లా తుర్లపాడు గ్రామంలో జన్మించారు. తండ్రి వీరరాఘవయ్య, తల్లి పుల్లమ్మ. వీరి నివాసం చిలకలూరిపేట. ప్రాధమికవిద్య తుర్లపాడు గ్రామంలోను, ఉన్నత విద్య చిలకలూరిపేటలోను అభ్యసించి, బాపట్ల వ్యవసాయకళాశాల నుండి B.Sc. (Ag.) ప్రధమశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

పూవు పుట్టగానే పరిమళిస్తుందనే నానుడి ప్రకారం 4 సంవత్సరాల వయస్సు నుండి 8 సంవత్సరాల వయస్సు వరకు వీరి నోటి నుండి ఏ వాక్కు వస్తే అలాగే జరిగేది. పూర్వజన్మ సంస్కారం వల్ల వీరు 12 సంవత్సరాల వయస్సు నుండే రామాయణ, భారత, భాగవత గ్రంధాలను, పురాణాలు - ప్రబంధాలను అధ్యయనం చేయటం ప్రారంభించారు. ప్రత్యేకంగా మహాభారతంపై విశేషమైన ఆసక్తి కలిగి, 20 సంవత్సరాలకుపైగా ఆంధ్రమహాభారతం, సంస్కృతమహాభారత గ్రంధాలపై తీవ్ర పరిశోధనలు గావించి, చిలకలూరిపేటలో 1988 నుండి 1992 వరకు ధారావాహిక ప్రవచనములు చేసి, శ్రోతల ప్రశ్నలకు అప్పటికప్పుడే జవాబులిస్తూ వారికి సందేహనివృత్తి గావించారు.

1990 నుండి చిలకలూరిపేట చిన్మయమిషన్ కార్యదర్శిగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను, హోమాలను, పూజలను, గీతాజ్ఞానయజ్ఞాలను, సత్సంగాన్ని నిర్వహించారు. 1994 లో 'ఆధ్యాత్మిక జ్ఞాన పీఠాన్ని' స్థాపించి, ప్రసన్న బండ్లమాంబ శ్రీ రాజమాతాదేవి వారిచే ప్రారంభింపజేశారు. అప్పటి



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

నుండి ప్రతిరోజూ సత్సంగము, ప్రతినెల గీతాపారాయణలతోబాటు శ్రీకృష్ణ జన్మాష్టమి, గీతాజయంతి, శంకరాచార్యజయంతి, రమణమహర్షిజయంతి, ఆషాఢ - కార్తీక - మాఘ - వైశాఖ పౌర్ణమిల యందు ఆధ్యాత్మిక సదస్సులు, జన్మదినోత్సవం, విజ్ఞానయాత్రలు, వనసమారాధనలు, ధ్యానతరగతులు, వార్షికోత్సవం మొదలగు అనేక కార్యక్రమాలను జరుపుకొనుటలోను, నిరంతర జప, ధ్యాన, ఆత్మవిచారణ, సాక్షీభావన, బ్రహ్మనిష్ఠ మౌ||న సాధనలతో, పూర్తి ఆధ్యాత్మిక జీవితాలను గడుపుటలోను, మాకు సదా మార్గదర్శకులుగా ఉండి మా వెన్నుతట్టి, చేయిపట్టి ముందుకు నడిపిస్తున్న కర్మయోగులు, జ్ఞాన ప్రపూర్ణులు మా గురుదేవులు.

భగవంతుడు నిర్దేశించినబాటలో పయనిస్తూ, తనలో నిక్షిప్తమైయున్న ఆధ్యాత్మికజ్ఞానాన్ని పదిమందికీ పంచాలనే సంకల్పంతో 1996 నుండి వివిధ పట్టణాలలో ఆధ్యాత్మిక జ్ఞానయజ్ఞముల ద్వారా భగవద్గీత, ప్రకరణ గ్రంధాలైన శంకరాచార్యులవారి భజగోవిందం, తత్వబోధ, ఆత్మబోధ, వివేకచూడామణి, అద్వైతసారం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, అపరోక్షానుభూతి, శ్రీ సదాశివబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆత్మవిద్యావిలాసం, శంభునటనం, భగవాన్ శ్రీ రమణమహర్షుల వారి ఉపదేశసారం, నారదభక్తిసూత్రములు, బ్రహ్మసూత్రములు, ఇంకా రామాయణ, భారత, భాగవతములు, అలాగే ఈశ, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, తైత్తిరీయ, సూర్య, మొదలగు 108 ఉపనిషత్తులపైనను ప్రవచనములుచేస్తూ జ్ఞాన సుగంధాలను నలువైపుల ప్రసరింపజేస్తున్నారు. ఇప్పటివరకు చిలకలూరిపేట, విజయవాడ ధర్మల్

పవర్ స్టేషన్, రాయలసీమ ధర్మల్ పవర్ ప్రాజెక్ట్, వినుకొండ, శ్రీశైలం, కాశీ, తిరువణ్ణామలై, నెల్లూరు, బాపట్ల మొదలగుచోట్ల 179 ఆధ్యాత్మిక జ్ఞానయజ్ఞములను చేశారు. 1998 లో వి.టి.పి.యస్. ఎ.కాలనీ యందు 108 హోమకుండాలతో వాసుదేవ మహాయజ్ఞాన్ని నిర్వహించారు.

1993లో భగవద్గీత ముగింపు సందర్భంగాను, 2001లో వివేకచూడామణి ప్రవచనముల ముగింపు సందర్భంగా చిలకలూరిపేటలోను; 1999లో భగవద్గీత ప్రవచనముల ముగింపుసందర్భంగాను, 2002లో వివేకచూడామణి ప్రవచనముల ముగింపుసందర్భంగా వి.టి.పి.యస్.లోను శిష్యులందరూ గురుదేవులను ఘనంగా సన్మానించారు. 2006లో 100 జ్ఞానయజ్ఞాలు పూర్తిగావించిన సందర్భంగా శిష్యులందరూ కలసి 'జ్ఞానప్రపూర్ణ' బిరుదుతోను, 2011లో మహాభారత పరిశోధనలో గురుదేవుల కృషికి 'అభినవ వ్యాస' బిరుదుతోను గురుదేవులను సత్కరించటం జరిగింది.

1994లో సామాన్యులకు కూడా వేదాంత విషయాలు సులభంగా అర్థమయ్యేరీతిలో గురుదేవులు 'కర్మసిద్ధాంతం' అనే చిన్న గ్రంథాన్ని రచించి ప్రచురింపజేశారు. తిరిగి 2002లోను, 2008లోను, 2009లోను పునర్ముద్రణ జరిగింది. 1998లో శుక్లయజుర్వేదమునందలి 'ఈశావాస్యోపనిషత్తు' పై అందరికి అర్థమయ్యే విధంగా సరళమైన, వాడుకభాషలో విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపజేశారు. 1999లో శంకరాచార్యుల వారి 'భజగోవిందం' పై అందరికీ అతి సులభంగా



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

అర్ధమయ్యే విధంగా, ఎంతో వివరంగా, వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపజేశారు. తిరిగి 2009లో ద్వితీయ ముద్రణ జరిగింది.

'భగవద్గీత' అనగానే "అమ్మో! అది మనలాంటి సామాన్యులకు కాదు" అనుకొనేవారు "భగవద్గీతను ఇంత తేలికగా అర్ధం చేసుకోగలమా?" అనుకొనేటట్లు ప్రవచనములు చేస్తున్న గురుదేవులు 2011లో 1, 2 అధ్యాయములను ప్రచురింపచేశారు. 2012లో భగవాన్ రమణమహర్షుల "ఉపదేశసారము" నకు, సామవేదం నుండి గ్రహించబడిన 'కేనోపనిషత్తు'కు విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపచేశారు. ఇవిగాక 'శ్రీ నారదభక్తిసూత్రాలు', శంకరాచార్యుల వారి 'ఆత్మబోధ', 'శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం' పై ఎంతో వివరణాత్మకంగా, సోదాహరణంగా, విపులమైన వ్యాఖ్యను వ్రాసి ప్రచురింపచేశారు. 2013 లో శ్రీ సదాశివబ్రహ్మేంద్రసరస్వతి స్వామివారి 'ఆత్మవిద్యావిలాసం', భగవద్గీత 3,4,5 అధ్యాయములను ప్రచురింపచేశారు. 2015 లో ప్రస్తుతం ముండకోపనిషత్తు, కఠోపనిషత్తు, భగవద్గీత 13, 14, 15, 16 అధ్యాయములు ప్రచురణకు సిద్ధం చేయబడుతున్నాయి.

ఇవిగాక విజయవాడ నుండి వెలువడే *ధ్యానమాలిక* మాసపత్రికలో 2008 నుండి భగవద్గీతను, 2009 నుండి మహాభారతమును ధారావాహికంగా ప్రచురిస్తున్నారు. ఇక దేశవిదేశాలలోనున్న తెలుగువారు ఈ జ్ఞానాన్ని గ్రహించటానికి వీలుగా www.srichalapathirao.com పేరుతో ఒక వెబ్సైట్ ను ప్రారంభించటం జరిగింది. దీని ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానపీఠం

కార్యక్రమాలను, గురుదేవుల ప్రవచనాలను, గురుదేవుల వివిధ రచనలను, భజనలు, కీర్తనలను వినవచ్చును, చదువవచ్చును, డౌన్లోడ్ చేసుకొనవచ్చును. ఇక వివిధ గ్రంధాలపై గురుదేవుల ప్రవచనములను CD.ల రూపంలోను, వీడియో DVD ల ద్వారా, PEN Drive, External Hard Disk ద్వారా అందిస్తున్నారు.

ముందుముందు మోక్షమార్గంలో పయనించే ఎందరికో మార్గ నిర్దేశనం చేయగల ఎన్నో గ్రంధాలు ముముక్షుజనావళిని తరింపజేయుటకు అందుబాటులోనికి రావాలని, అందుకు త్యాగధనులైన భక్తులు, సాధకులు, మోక్షార్ధులు ముందుకు రాగలరని భగవంతుని మనసారా ప్రార్ధిస్తున్నాను.

జ్ఞాన సూర్యునిలా ప్రకాశిస్తూ, నిస్వార్ధంగా తన సేవలను అందిస్తున్న కర్మయోగి, సనాతనమైన వైదికధర్మాన్ని ప్రచారంచేస్తూ, మాకు మార్గదర్శకులైన భగవంతుని ముద్దుబిడ్డ మా గురుదేవులను పరిచయం చేసే భాగ్యం నాకు కలిగించినందులకు భగవంతునికి శతసహస్రవందనములు సమర్పించుకుంటున్నాను.

- శ్రీమతి రావూరి అన్నపూర్ణ

కార్య నిర్వాహక అధ్యక్షులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం, చిలకలూరిపేట.

# మంత్రపుష్పం

కృష్ణయజుర్వేదంలోని తైత్తిరీయోపనిషత్తులో నారాయణప్రశ్నము అనే 4వ భాగంలోని 13వ అనువాకంలో మనం చదువుకొనే మంత్రంపుష్పం ఉంది. అందులో ఎంతో వివరంగా, సూటిగా, స్పష్టంగా, సందేహరహితంగా 'పరమాత్మ' మనదేహంలో ఎక్కడున్నాడో తెలియజేయటం జరిగింది.

దీని ద్వారా సాధకులకు ఎంతో మేలు జరిగింది.

**(1) యచ్చకించిత్ జగత్సర్వం దృశ్యతే శ్రూయతేపివా**

**అంతర్బహిశ్చ యత్ సర్వం వ్యాప్య నారాయణ స్థితః ||**

**భావం** :- ఈ కనిపించే, వినిపించే సమస్త జగత్తునందు - లోపలా, వెలుపలా - అంతటా ఆ పరమాత్మయే (నారాయణుడే) వ్యాపించి యున్నాడు.

అంటే పరమాత్మ సర్వవ్యాపి. ఆయన లేని చోటు లేదు. అన్నింటికీ లోపలా - బయటా ఆయనే. ఆయన ఎలాంటి వాడు?

**(2) అనంత మవ్యయం కవిగ్ం సముద్రేంతం విశ్వశంభువం**

ఆయన అనంతుడు - నాశనంలేనివాడు - సర్వజ్ఞుడు - విశ్వవిరాట్ పురుషుడు.

మరి అట్టి పరమాత్మ ఎక్కడున్నాడు? ఎక్కడ వెతకాలి?

నీలోనే. - నీలో ఎక్కడ? -



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**(3) పద్మకోశ ప్రతీకాశగ్ం హృదయం చాప్యధో ముఖం.**

**అధోనిష్టా వితస్త్యాంతే నాభ్యాముపరితిష్టతి ||**

**భావం:-** కంఠానికి బెత్తెడు క్రిందగా - నాభి(బొడ్డుకు)కి జానెడు పైన గల గుండెకు కుడివైపుగా దూరంలో హృదయ కుహరం ఉంది. అక్కడ దిగువ ముఖంగా - అంటే వాల్చేసిన ముఖంతో తామర మొగ్గలాంటి పద్మకోశం ఉంది. కోశం అంటే ఒర - పద్మంలాంటి ఒర - అందులో -

**(4) జ్వాల మాలా కులం భాతి విశ్వస్యాయతనం మహత్ -**

**భావం:-** ఈ పద్మ కోశంలో సమస్త బ్రహ్మాండానికి ఆధారభూతమైనట్టిది, చాలా గొప్పదైనదీ, ప్రజ్వలిస్తున్న జ్వాలలతో కూడినట్టిది ఐన పరమాత్మ దేదీప్యమానంగా ప్రకాశిస్తున్నది.

**(5) సంతతగ్ం శిలాభిస్తు లంబత్యా కోశ సన్నిభం |**

**తస్యాంతే సుషిరగం సూక్ష్మం తస్మిన్ సర్వం ప్రతిష్టితం ||**

ఈ పద్మకోశం నుండి అనేక నాడులు - నాళాలు - దేహమంతటా అన్ని వైపులకు వ్యాపించి ఉన్నాయి. అందులో ఒక ప్రధానమైన నాడి ఉంది. దాని మధ్యలో ఒక సూక్ష్మమైన రంధ్రం అంటే ఖాళీ ప్రదేశం ఉన్నది - అక్కడ -

**(6) తస్య మధ్యే మహానగ్నిర్ విశ్వార్చిర్ విశ్వతో ముఖః |**

**సో2గ్ర భుగ్ విభజన తిష్ఠన్నాహార మజరః కవిః ||**

**భావం:-** ఈ ప్రధాననాడి మధ్యలో ఉన్న రంధ్రంలో - అంటే - ఖాళీ ప్రదేశంలో అనేక ముఖాలుగల అగ్ని ఉన్నది. దీనినే వైశ్వానరాగ్ని



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

అంటారు. ఈ అగ్ని జ్వాలలతో ఉంటుంది. ఆ జ్వాలలన్నీ ఎలా వ్యాపించి ఉన్నాయంటే -

**(7) తిర్య గూర్ధ్వ మధః శాయీ రశ్మయస్తస్య సంతతా ।**

**సంతాపయతి స్వం దేహమాపాద తలవాస్తకః ॥**

**భావం :-** ఈ జ్వాలలన్నీ పైకీ, క్రిందికీ, అన్ని వైపులకూ దేహమునందు అంతటా ఉన్న నాడులలోకి వ్యాపించి దేహాన్ని ఎప్పుడూ వేడిగా ఉంచుతుంది. $98.4^{o}$ F వేడితో శరీరాన్ని చైతన్యవంతం చేస్తుంది. ఈ వేడిగనుక లభించక దేహం చల్లబడితే ఏం చేస్తారో తెలుసు గదా! ఈ దేహాన్ని బయటపడేసి - ఆ తరువాత స్మశానానికి తీసుకువెళ్ళి తగలబెట్టేస్తారు. ఈ జ్వాలలతో కూడిన అగ్ని పాదతలం (అరికాళ్ళ) నుండి మస్తకం (తల) వరకు అంతటావ్యాపించి తగినంత వేడినిచ్చి దేహాన్ని నిలుపుతుంది. అంటే దేహాన్ని వేడిగా చైతన్యంగా ఉంచే కేంద్రం హృదయకోశంలో ఉన్నదన్నమాట.

ఈ అగ్నియే - వైశ్వానరాగ్నియే మనం తిన్న ఆహారాన్ని పచనం చేసి - ఆ సారాన్ని సప్తధాతువులకు - అంటే - చర్మం, రక్తం, మాంసం, క్రొవ్వు, ఎముకలు ఇలా అన్నింటికి -సరఫరా చేస్తుంది. ఏయే భాగాలకు ఎంతెంత సారాన్ని - ఎప్పుడెప్పుడు ఏ విధంగా అందించాలో ఆ విధంగా అందించి శరీరాన్ని నిలబెడుతుంది. ఈ విషయాన్నే బృహదారణ్యకోపనిషత్తు కూడా చెబుతున్నది –

**మం||** అయమగ్నిర్ వైశ్వానరో యో2యు మంతః పురుషే
యేనేద మన్నం పచ్యతే, యదిద మద్యతే,
తస్యైష ఘోషో భవతి
యమే తత్ కర్ణావ పిధాయ శృణోతి ।
సయదోత్క్ర మిష్యన్ భవతి
నైనం ఘోష శృణోతి ||

అంటే - మనుష్యుల హృదయ కమలంలో ఉన్న ఈ వైశ్వానరాగ్ని తిన్న అన్నాన్ని పచనం చేస్తుంది. ఇది మనలో ఉన్నట్లు ఎలా తెలుస్తుంది? మన రెండు చెవులు మూసుకుంటే మనకు ఊ( అనే ఘోష - ధ్వని ఎడతెగకుండా వినిపిస్తుంది. ఆ ధ్వని వైశ్వానరాగ్నిదే. మరణ సమయంలో ఈ అగ్ని దేహంలో నుండి బయటకు వెళ్ళటానికి పూనుకోవటంతో అప్పుడు ఈ ఘోష మనకు వినిపించదు – ఈ ఘోష తగ్గితే రోజులు దగ్గరపడ్డట్టే అని తెలుసుకోవచ్చు. ఇలా శరీరాన్ని నిలబెట్టే వైశ్వానర అగ్నిజ్వాలల్లో పరమాత్మ ఏ రూపంలో ఎలా ఉన్నాడు?

**(8) తస్య మధ్యే వహ్ని శిఖా అణీ యోర్ధ్వా వ్యవస్థితః ।**
**నీలతో యద మధ్యస్థాత్ విద్యుల్లేఖేవ భాస్వరా ।**
**నీ వార శోక వత్తన్వీ పీతా భాస్వత్త్యణూపమా ||**

హృదయకుహరంలోని ప్రధాననాడి మధ్యలోని రంధ్రంలో ఉన్న అగ్నిజ్వాలల్లో - ఒక అగ్నిజ్వాల (వహ్నిశిఖ) సూక్ష్మాతి సూక్ష్మమైనది. (అణీయ), పైకి లేచి ఉన్నది (ఊర్ధ్వా). అది ఎలా ఉంది ?

నీలమేఘం మధ్యన మెరిసే మెరుపు తీగలాగా (విద్యుల్లేఖ) ప్రకాశిస్తూ ఉన్నది - దాని రంగు పీతవర్ణ. అంటే పసుపు రంగు. అది వడ్లగింజ మొనలాగా (నీవార శూకవత్) సూక్ష్మంగా ఉన్నది. అది అగ్నిజ్వాల యొక్క రూపం - రంగు - సైజు - ఆకారం.

**(9) తస్యా శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః ।**

**భావం:-** ఆ సూక్ష్మాతి సూక్ష్మమైన పసుపురంగు గల వడ్లగింజ మొన వంటి అగ్నిజ్వాల మధ్యన పరమాత్మ ఉన్నాడు.

ఎవరు ఆయన -

**(10) స బ్రహ్మ స శ్శివః స హరిః స ఇంద్రః స అక్షరః పరమ స్వరాట్ -**

**భావం:-** అతడే బ్రహ్మ - శివుడు - విష్ణువు - ఇంద్రుడు. అక్షరుడు - జ్ఞాన స్వరూపుడు - స్వయం ప్రకాశుడు - నీవు ఏ పేరుతో పిలిచినా పలికే ఒకే ఒక్క పరమాత్మ - పరంజ్యోతి - పరంధాముడు.

అంటే -

(i) మన దేహంలోనే - హృదయ కుహరానికి దగ్గరగా - తామర మొగ్గలాంటి పద్మకోశం దిగువ ముఖంగా ఉన్నది.

(ii) ఈ కోశంలో నుండి అనేక నాడులు - నరములు దేహంలోని అన్ని భాగాలకు వ్యాపించి ఉన్నాయి.

(iii) అందులో ఒక ముఖ్యనాడి మధ్యన రంధ్రం - ఖాళీ ప్రదేశం ఉంది.

(iv) అందులో అనేక ముఖాలు గల అగ్నిజ్వాలలతో పైకీ - క్రిందికీ - అడ్డంగా వ్యాపించి ఉన్నది. ఇదే వైశ్వానరాగ్ని -

(v) ఈ జ్వాలల మధ్య ఒక్కటి మాత్రం సూక్ష్మాతి సూక్ష్మమై మేఘాల మధ్య మెరుపుతీగలా ఊర్ధ్వ ముఖంగా - (పైకి) ప్రజ్వరిల్లుతున్నది.

(vi) ఆ జ్వాల పసుపు రంగులో వడ్లగింజ మొనలా ఉంది.

(vii) ఆ జ్వాల మధ్యలో పరమాత్మ ఉన్నాడు. అతడే శివుడు విష్ణువు బ్రహ్మ ఇంద్రుడు ...

అంటే -

ఈ జడమైన దేహంలోనే పరమాత్మ ఉన్నాడు అని స్పష్టం.

మరి నేను జడమైన దేహాన్నా? చైతన్యరూప పరమాత్మనా?

దేహం కొన్నాళ్ళుండి పోయేది. పరమాత్మ శాశ్వతం. కనుక నేను పరమాత్మనే గాని - దేహాన్ని కాదు. కాకపోతే - దేహాన్ని ధరించిన పరమాత్మను అని తెలుసుకో - భావించుకో - అలా ఉండిపో.

కనుక -

(i) పరమాత్మ హృదయంలోనే అతి సమీపంగా ఉన్నాడని,

(ii) ఆయనను దర్శించటానికి, పూజించటానికి గుళ్ళూ గోపురాలు తిరగనక్కరలేదని,

(iii) ఆయనను తెలుసుకొనేదాకా విగ్రహాలను పెట్టుకొని కొంతకాలం పూజ చేయాలని,



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

(iv) అది కూడా ఏ కోరికా, ఫలాసక్తి లేకుండా నిష్కామంగా చేయాలని,

(v) దానివల్ల కలిగే శక్తితో నీలోనే - నీ హృదయంలోనే ఉన్న పరమాత్మను ఉపాసన చేయాలని; చివరకు నాలో ఉండటం కాదు; అసలు నేనే పరమాత్మను అని గ్రహించాలి.

ఇలా చేస్తేనే మన దుఃఖాలు పూర్తిగా తొలగిపోయేది. శాశ్వతమైన ఆనందం కలిగేది.

అయితే ఎంత విన్నా ఎంత తెలుసుకున్నా, భగవంతుణ్ణి గుళ్ళూ గోపురాలలోను, గంగా, గోదావరి, కావేరి తీర్థాలలోను, తిరుపతి, శ్రీశైలం, కాశీ, రామేశ్వరం, గయ, ప్రయాగ మొ॥న పుణ్యక్షేత్రాలలోను మాత్రమే ఉన్నాడనుకొని అక్కడ పూజలు, అర్చనలు, అభిషేకాలు, కళ్యాణాలు చేయిస్తేనే స్వర్గంలో సీటు ఖాయమనుకుంటూ ఏవో పూజలనే తతంగాలు జరుపుకుంటూ అక్కడ అమ్మే ప్రసాదాలు కొనుక్కుంటూ పుణ్యం వచ్చేసిందని పొంగిపోతామే గాని, ఒక్కసారి ఈ భగవంతుని వాక్యాలను పట్టించుకోం. వాటి అర్థాలు తెలుసుకోం. ఎవరన్నా చెప్పినా వినం. విన్నా నమ్మం. మన పాత అలవాట్ల ప్రకారం పది మందినీ పిలిచి ఘనంగా సేవలనూ, పూజలనూ జరిపించి, చివరకు మంత్రపుష్పాన్ని చదివిస్తాం.

దీనితో మనకేం అర్థమవుతుందంటే పూజలు ముగుస్తున్నాయి అనే సిగ్నల్ వచ్చింది అనుకుంటూ -



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

తీర్ధ ప్రసాదాలు ఇచ్చే సమయం దగ్గరకొచ్చింది గనుక నిద్ర పోతున్న పిల్లలను, గోడవారగా ఆనుకొని కునుకుతీస్తున్న అమ్మమ్మలను, తాతయ్యలను మేలుకొలిపి, ఇస్తరాకులు ఎక్కడ ఇస్తున్నారో, ప్రసాదాలు ఎక్కడ పెడుతున్నారో సమాచారాన్ని సేకరించి తొందరగా ఇంటికి పోవాలనేదే వీరికర్ధమైన అంతరార్ధం.

ఒకవేళ ఆలస్యం చేస్తే ప్రసాదాలు అయిపోవచ్చు -

చివరి వాళ్ళకు కొద్ది కొద్దిగా రాల్చి పంపించవచ్చు కనుక ఉన్న శక్తినంతా కూడగట్టుకొని ఎలాగో బయటపడదాం అనుకుంటారు. అంతే తప్ప మనం పూజలు చేస్తున్నామంటే ఎందుకు చేస్తున్నామో, అసలు పూజ ఎలాంటి పవిత్ర భావంతో చెయ్యాలో, ఆ పూజలో వచ్చే మంత్రాల అర్ధం ఏమిటో తెలుసుకోవాలనే ఆసక్తే ఉండదు. మంత్రాలు వల్లించటమే తప్ప వాటి అర్ధం తెలుసుకోరు. తెలిసినవారున్నా చెప్పరు. చెప్పినా వినరు. దానికి కావాల్సిన సమయం ఉండదు ఎవరికీ -

ఆ(! ఎవరిక్కావాలండీ ఈ అర్ధాలు, పర్ధాలు,

తీర్ధ ప్రసాదాలు తీసుకుంటున్నాం గదా !

పుణ్యం వచ్చి ఒళ్ళో పడిపోతుందాయె !

స్వర్గ ద్వారాలు తెరుచుకొని సీట్లు రిజర్వు అయిపోతుండె ! కనుక అర్ధం చేసుకోవటాలు, ఆచరణలు - ఈ గోలంతా ఎందుకు? అనుకుంటారు.

ఇదే విషయాన్ని సంక్షిప్తంగా భగవద్గీత చెబుతున్నది.



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9886265225

**శ్లో || అహం వైశ్వానరో భూత్వా ..................**

**భావం** :- నేను వైశ్వానర అగ్ని రూపంలో సమస్త ప్రాణుల యొక్క దేహాలను ఆశ్రయించుకొని; ప్రాణ అపాన వాయువులతో కూడి జీవులు తినే ఆహారాన్ని పచనం చేసి అనవసరమైన పిప్పిని మల మూత్రాల ద్వారా బయటకు నేట్టేస్తున్నాను అని. అంటే భగవంతుడు మన దేహంలోనే ఉన్నాడని తెలుసుకొని - అసలు నేనే భగవంతుడినని తెలుసుకొని సమస్త దుఃఖాల నుండి నివృత్తి చెంది శాశ్వత ఆనందాన్ని పొందాలి. జన్మ సార్ధకం చేసుకోవాలి. మోక్షాన్ని పొందాలి. -

ఇదే మనకున్న ఏకైక బాధ్యత –

Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 98862 65225